# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 16 జూన్, 2024 | పేజీలు : 04


## సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయండి



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలో ఉన్న విద్యార్థి సంఘాల నాయకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోని బలవంతంగా పాఠశాలలను మూసి వేయడం,విద్యార్థులకు ఇబ్బందులను కలిగించడం వంటి కార్యక్రమాలను చేపడితే వారిపై చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఏమైనా సమస్యలుంటే నేరుగా డిఈవో,సంబంధిత అధికారులను,కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేయాలని సూచించారు.

### నులి పురుగులతో వచ్చే

## ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలి

### కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/'సంగారెడ్డి ప్రతినిధిః** ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు 119 సంవత్సరాల పిల్లలందరికి అలోబండజోల్ టాల్బెట్ వేయాయించాలని నులి పురుగులతో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ శాఖ కెజిబివి వసతి గృహ లోని విద్యార్థులందరికి అల్బెండజోల్ మాత్ర వేయాలన జిల్లాలో 019 వయసుగల 4,05,207 మంది పిల్లలు ఉన్నారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంఫిణి ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ హాస్టల్ లలో గురుకులాలు కెజిబివి వసతి గీహాలలోనూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికి ఆల్బోండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20 వ తేదిన మిస్సయిన వారికి 27వ తేదిన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. 01 నుండి 5 సంవత్సరాలు గల పిల్లలు అంగన్వాడీ పరిధిలో కి వస్తారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా అల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికి వేయించాలని, సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవ గోడ పత్రులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైదాధికారి గాయిత్రిదేవి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డిఈఓ వెంకటేశ్వర్లు డిఐఏపి గోవింద్ రాజ్ ప్రోగాం ఆఫీసర్ డా శాశాంక్, డిసిహెచ్ ఓ డా చక్రపాణి ఏపిఓ బలరాజ్ మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమమే

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 31 మంది లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకరావాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో పెద్దవంగర మండల ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### ఏజెన్సీ మండలాలలో

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/కొత్తగూడ :** ఏజెన్సీ మండలాలలైన కొత్తగూడ, గంగారం మండలాలలో శనివారం పీహెచ్ సీలు,ఎంపీపీఎస్ స్పోర్ట్స్ స్కూల్,తహశీల్దార్ కార్యాలయాలను మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ రికార్డులను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమయ పాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు అంకితభావంతో పనిచేస్తూ మెరుగైన వైద్యం, మౌళిక సదుపాయలు కల్పించాలన్నారు. తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పెండింగ్ ఉన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ తనిఖీలో వైద్యాధికారులు, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## జాతీయ రహదారిపై రైతుల ధర్నా



### గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని నిరసన

**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** భూపాలపల్లి పరకాల 353 జాతీయ రహదారిపై గ్రీన్ ఫీల్డ్ హైవే భూములు కోల్పోయిన రైతులు ధర్నా నిర్వహించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ రహదారిపై తమ భూములను వదులుకోనేది లేదంటూ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే పథకంలో భాగంగా భూములు కోల్పోయిన బాధిత రైతులు రోడ్డుపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కింద జిల్లాలోని మూడు మండలాలు భూసేకరణ జరుగుతుందని, సుమారు 14 గ్రామాలకు చెందిన రైతులు తమ భూములను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న,చిన్న కారు రైతులు,వితంతువులు,ఒంటరి మహి ళలపై ఎక్కువ జీవనోపాధి కోల్పోవలసి వస్తుందని తెలిపారు. సుమారు 350 ఎకరాల భూమి సేకరణలో భాగంగా 14 గ్రామాల ప్రజలకు ప్రభుత్వ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇందులో భాగంగా మొగుళ్ళపల్లి, రంగాపురం, అంకుషాపూర్, గిద్దముత్తారం, నవాబుపేట, కాల్వపల్లి, ఇసిపేట పేట్ ,మేదరమెట్ల, పంగిడిపల్లి,రాఘవాపూర్ గ్రామాలలో ఎక్కువ శాతం భూమిని కోల్పోతున్నారు. అరకోరా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని రైతులు వాపోయారు. ఈ వ్యవసాయ భూమి కాస్త పోతే తమకు జీవనోపాధి కోల్పోతామని ఆవేదన చెందారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు.

# ఫోక్సో కేసులో మహిళా నిందితురాలు అరెస్టు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఫోక్సో కేసులో నిందితు రాలైన మహిళను టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సిద్దిపేట టూటౌన్ సిఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం సోలంకి గైక్వాడ్ రాధ(27) భర్త విజయ్,భర్త పిల్లలతో కలిసి సిద్దిపేట పట్టణం హను మాన్ నగర్‌లో గత మూడు సంవత్సరాల క్రితం ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ ఆ ఇంటి యాజమాని కొడుకు వయస్సు 16 సంవత్సరాల మైనర్ బాలున్ని తన మాయ మాటలతో లోబరుచుకొని ఆ బాలునితో బల వంతంగా శారీరకంగా కలిసేదని, కొన్ని రోజులు గడి చిన తర్వాత మైనర్ బాలునితో ఎక్కడికైనా వెళ్లిపోవా లనే ఉద్దేశంతో అతన్ని బలవంతంగా ఒప్పించి సదరు నిందితురాలు బాలుని ఇంట్లో ఉన్న డబ్బులు, బంగారం బాలునితో తెప్పించుకొని తన భర్త,పిల్లలను ఇక్కడనే వదిలి 22/01/2024 నాడు బాలున్ని తీసు కొని చెన్నై వెళ్లిందని తెలిపారు. ఆ బాలుని తల్లి తన కొడుకు కనిపించడం లేదని పై నిందితురాలుపై అనుమానం ఉందని దరఖాస్తు ఇవ్వగా టూటౌన్ పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగినదని అన్నారు. బాలుని వెంట తీసుకొని వెళ్లిన డబ్బులు ఖర్చు అయిన తర్వాత బంగారాన్ని చెన్నైలో గుర్తు తెలియని వ్యక్తు లకు అమ్మగా వచ్చిన డబ్బులు కూడా ఖర్చు అయి నట్లు తెలిపారు. నిందితురాలు మహిళను పట్టుకొని ఫోక్సో కేసులో అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండు పంపించామని టూటౌన్ సిఐ ఉపేందర్ తెలిపారు.

## హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం



**ప్రజాపక్షం/కొడిపల్లి:** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాములు శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చందన అలంకరణ తది తర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా పురో హితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖసం తోషాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకో వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన జ్వాలా ట్రస్ట్



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం పొదుమూరు గ్రామానికి చెందిన అబ్బాస్ అతని భార్య రెహాన ముగ్గురు పిల్లలు ఉన్నారు వీరిది చాలా బీద కుటుంబం ఇతను డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కొంత కాలం క్రితం ఇతనికి పేరాలసిస్ వచ్చి మంచానికే పరిమితమ య్యాడు వీరి భార్య కూలి పని చేస్తూ వీరిని పోషిస్తుంది కొన్నిరోజుల క్రితం వచ్చిన గాలి వానకు వీరి ఇల్లు పూర్తిగా నేలమట్టం అయింది ఉండడానికి నీడ కూడా లేకుండా అయ్యింది. వేరే వాల్ల ఇంట్లో తలదాచుకుంటున్నారు ఈ విషయాన్ని జ్వాల చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకురావడంతో వీరికి దాతల సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధానకార్య దర్శి మునిగాల రాకేష్, ఉపాధ్యాక్షులు కస్తా ముకుందాం, గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ తేజ కాలనీలో గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** పటాన్ చెరు మండలంలోని ఇస్నా పూర్ తేజ కాలనీ లో ఎండు గంజా యిని అమ్ముతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సాజిద్ ఇక్బాల్ అనే వ్యక్తిని మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. 620 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నీట్ అవకతవలకు కేంద్రం బాధ్యత వహించాలి



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు గత పాలన వైఫల్యాలను నుంచి గుణపాఠం నేర్చుకోవాలని, నీట్ అవకతవకలకు కేంద్రం బాధ్యత వహించాలని ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదె గోని రవి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఓంకార్ భవన్‌లో భారతీయ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) రాష్ట్ర కమిటీ సమావేశం నర్ర ప్రతాప్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రధాన ఎన్నికల కోలాహలం ముగిసిందని, హామీలఅమలే తరువాయిగా మిగిలిందని ప్రజలు ఎంతో ఆశగా ఆత్రుతగా ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజల ఆశలు అడియాశలు కాకుండా కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవన్నారు. ఇంటర్ పూర్తయిన విద్యా ర్థులు వ్యయ ప్రయాసాలకు కోర్చి ఎన్నో ఆశలతోనీట్ పరీక్షలు రాసి వైద్య వృత్తిని ఎంచుకోవాలని ఎదురుచూ స్తున్న సందర్భంలో పరీక్ష పేపర్లు లీకులు చేసి భారీ కుంభకోణానికి పాల్పడడం అత్యంత ఆందోళనకరమ న్నారు. ఇందుకు పూర్తి బాధ్యత కేంద్రమే వహించాల న్నారు. తక్షణే జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టిన దోషులను కఠినంగా శిక్షించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం సుధాకర్, వస్కుల మట్టయ్య, కుంభం సుకన్య, గోనె కుమరస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర నాయ కులు మైదంశెట్టి రమేష్, వస్కుల సైదయ్య, గుండెబో యిన చంద్రయ్య, వెంకన్న, శ్రీనివాస్, మోహన్‌రావు, అనిల్‌కుమార్, నాగార్జున, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

## గుడిసెలను తొలగిస్తే ప్రతిఘటిస్తాం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని చిన్నరాం చర్ల గ్రామశివారులో గల 174 సర్వే నెంబర్లు అస్సైన్ భూమిలో ఇండ్లులేని నిరుపేదలు సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుంటే పోలీసుల అరెస్టు బెదిరింపులకు వెనక్కి తగ్గేది లేదని, గుడిసెలను తొలగిస్తే ప్రతిఘటిస్తా మని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామా లకు చెందిన ఇల్లు లేని ప్రజలు వందలాదిగా తరలివచ్చి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేస్తే ఈ గుడిసెలను తొల గించేందుకు పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. జనగామ ఏసీపీ ఆధ్వర్యంలో స్పెషల్ ఫోర్స్‌తోపాటు సివిల్ పోలీసులు పెద్ద మొత్తంలో అక్కడికి చేరుకున్నా న్నారు. అణిచివేతలతో భూ పోరాటాలను ఆపలేర న్నారు. 174 సర్వే నెంబర్‌లో ఉన్న 816 భూమిపై ఉన్న స్టేటస్కోను జిల్లా రెవెన్యూ కోర్టు రద్దు చేసి ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఈ క్రమంలో సీపీఎం బృందం జిల్లా కలెక్టర్‌ని కలిసి గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం మండల ఇంచార్జి చుంచు విజేందర్, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, భూసాధన కమిటి కన్వీనర్ పర్వతం నర్సింహులు, మండల కమిటి సభ్యులు వెంకటవ్వ, పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ కొహెడ మండ లంలోని గ్రామాల లబ్ధిదారులకు 105 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ తడుకల రాజిరెడ్డి, కొహెడ మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి, ఎంపిటీసీల ఫోరం ఉపాధ్యక్షులు కోనే శేఖర్, పూల విజయ, వేముల శ్రీనివాస్, నిర్మల, మల్లవ్వ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, ఆర్ఐ హరీష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలపై అవగాహన




**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వెంకటాపురం మండలం మరికాల పంచాయతీ పరిధిలో గల సుడిగాక గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యనారాయణ హాజర య్యారు. ఈ అవగాహన సదస్సులో సూర్యనారాయణ మాట్లా డుతూ మూఢ నమ్మకాలు అనేది ఒక భ్రమ అని, వీటి ద్వారా అనేక ఇబ్బందులు పడతారన్నారు. మనకు ఏమైనా ఆరోగ్య పరంగా సమస్యలు వస్తే మొదటగా ఆసుపత్రికి వెళ్ళాలని సూచిం చారు. దీనికి వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ అండ్ మేటర్స్ ఉషారాణి, ఇందిరా, పద్మ, భాస్కర్, ప్రశాంత్, నరేష్, గ్రామస్తులు 70 మంది పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై రాజయ్య ఏఎ స్ఐ మల్లయ్య తెలిపారు శనివారం రేగోడు పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా పండగలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లను పెంచాలి



**ప్రజాపక్షం/కొండాపూర్:** స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేష న్లను పెంచాలని బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి డిమాండ్ చేశారు. కులాల వారిగా జనాభా లెక్కలు తీసి జరగబోయే స్థానిక సంస్థలు సర్పంచ్ ,ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వాగ్దానం ప్రకారం బిసి రిజర్వే షన్లను 22 శాతం నుంచి 44 శాతానికి పెంచాలని తెలంగాణ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి సిరిగిరి శనివారం నాడు సచివాలయంలో తెలంగాణ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రము అందించి రిజర్వేషన్లు పెంచాలని కోరారు.

## విదేశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ టామ్‌కామ్ ద్వారా జపాన్‌లోని ప్రసిద్ధ ఆసుపత్రులలో నర్సింగ్ అభ్యర్థులు 31 ఇప్పటికే పనిచేస్తున్నారని తదుపరి బ్యాచ్ అభ్య ర్థుల కోసం టామ్‌కామ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని దరఖాస్తు లను ఈనెల 20వ తేదీలోగా చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఉమారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేట్లు, జీఎన్ఎం డిప్లమా, ఏఎన్ఎం పారామెడికల్, ఫార్మ స్యూటికల్ అభ్యర్థులు 2230 సంవత్సరాల వయసు గల నమో దిత కళాశాలల నుండి ఈ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.1.5లక్షల నుండి 1.80లక్షల వరకు సంపాదించవచ్చన్నారు. కావున తగిన విద్యార్హతలు కలిగి, ఆసక్తి ఉన్న అభ్యర్థులు 99519 09863, 6302292450 నెంబర్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఫారెస్టు అధికారులపై దాడి చేసిన వారిని శిక్షించాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ఫారెస్టు అధికారులపై దాడి చేసిన వారిని శిక్షించాలని ములుగు జూనియర్ ఫారెస్టు అధికారులు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ సౌత్ రేంజ్ పరిధిలో అటవీ అధికారులపై పోడుదారులు దాడి జరుపడాన్ని ములుగు జూనియర్ ఫారెస్టు అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దీప్‌లాల్, కార్యదర్శి శ్యామ్ సుందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొటేశ్వర్, కోశాధికారి రమేష్, జాయింట్ సెక్రటరీ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై సమీక్ష




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, అప్రమత్తత, వాటి నియంత్రణ వంటి విషయాలపై డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య రివ్యూ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, ఇన్‌చార్జి ఏఎంఓ దుర్గారావు, హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్, సబ్ యూనిట్ ఆఫీసర్లు, వివిధ పిహెచ్‌సిల హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్‌లు, ల్యాబ్ టెక్నీషియన్లు, పాల్గొన్నారు.

## ఈ నెల 17 నుండి సదరం స్లాట్ బుకింగ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ నెల 17 నుండి సదరం స్లాట్ బుకింగ్‌కు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప తెలిపారు. శనివారం ఆయనొక ప్రకటన చేస్తూ 20,27,28 తేదీల్లో సదరం క్యాంపులు నిర్వయిస్తున్నందున ఈ నెల 17 నుండి సదరం బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి స్లాట్ బుకింగ్‌కు 35 రూపాయలు మాత్రమే చెల్లించాలని, అంతకంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తే సదరం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. రెన్యూవల్‌కు 100 స్లాట్స్, కొత్తవారికి మరో 100 స్లాట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. మీ సేవా ద్వారా స్లాట్ ముకింగ్ చేసుకోవాలని, ఆదార్‌కార్డు, ఫోటో, మీసేవలో స్లాట్ బుక్ చేసుకున్న రసీదుతో క్యాంప్ సందర్భంగా తెచ్చుకోవాలని తెలిపారు.

## ఎస్‌బిఐ మేనేజర్‌గా వెంకన్న

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ ఎస్‌బిఐ మేనేజర్‌గా బోడ వెంకన్న విధుల్లో చేరారు. గతంలో కాటారంలో పనిచేసిన వెంకన్న బదిలీపై నెక్కొండ ఎస్‌బిఐకి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న మహేష్ మేహత బదిలీపై హైదరాబాద్‌కు వెళ్ళాడు. ఈ సందర్భంగా బోడ వెంకన్న మాట్లాడుతూ రైతులు కస్టమర్లు బ్యాంక్ సిబ్బందితో బ్యాంక్ నిబంధనలకు సహకరించాలని, మేము మా సిబ్బంది మీకు అన్ని విధాల అందుబాటులో ఉంటామని బ్యాంకులో రుణాలు పొందిన ప్రతి వ్యక్తి సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు.

## సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్య అన్నారు. శనివారం మండలంలోని చింతలపల్లి శివారు కొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గాదె వినయ్ రెడ్డి ఆర్థిక సహాయంతో నోటు పుస్తకాలు, బ్యాగులు, బోధనా సామాగ్రిని పంపిని చేశారు. ఈసందర్బంగా హెచ్ఎం యాకయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. రూ. 10వేల విలువ చేసే నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, బ్యాగులు పంపిణి చేశారు. అనంతరం వినయ్ రెడ్డిని ఉపాధ్యాయులు, తండా వాసులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మంగ్యా నాయక్, శ్రీనివాస్, బీకు, జగన్, అంగన్ వాడీ టీచర్ సునీత, కౌంసల్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మెటిరోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ఏటూరునాగారం నుండి కమలాపురం వరకు జరుగుతున్న బిటి రోడ్ పనులను మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదురు కాంట్రాక్టర్ కు హెచ్చరించారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ సూచనల మేరకు ఏటూరునాగారం మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం నుండి కమలాపురం వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ నాయకులు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని తెలుపుతూ సదరు కాంట్రాక్టర్ తిరుపతి రెడ్డి ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, పిఎస్ఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, మాజీ వార్డ్ మెంబర్ పడిదాల హన్మంత్, గద్దల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అంగడి వేలానికి రూ. 4.05లక్షల ఆదాయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** బచ్చన్నపేట గ్రామ పంచాయితి పరిధిలో జరిగిన పశువుల సంత ద్వారా గ్రామ పంచాయితికి రూ.4లక్షల5వేల ఆదాయం సమకూరగా తైబజార్ వాయిదా పడింది. ఎంపీడవో రఘురామ కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితి వేలం పాటలు నిర్వహించారు. పశువుల వారాంతపు సంతకు రాష్ట్రంలోనే గుర్తింపు ఉంది. ఏటా సంత కౌలు నిమిత్తం నిర్వహించే బహిరంగ వేలం పాటలో గుత్తేదారులు పోటీ పడుతుండడంతో సంత రూ.లక్షలలో పలుకుతుంది. పంచాయితి పరిధిలోని పశువుల సంత వేలం రూ. 3లక్షల 89వేలు పలికింది. ఈ వేలంలో మండల కేంద్రానికి చెందిన బొడిగం వెంకట్‌రెడ్డి రూ. 3.89లక్షలకు వేలం దక్కించుకున్నారు. దక్క వేలం బసిరెడ్డిపల్లికి చెందిన తేలు అంజయ్య రూ.16వేలకు దక్కించుకున్నారు. తైబజార్ వేలం వాయిదా పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి అనిల్‌రాజ్, పాల్గొన్నారు.

## ఎగ్ కార్ట్స్‌ను పంపిణీ చేసిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్‌లోని ఎన్ఈసిసి వరంగల్ జోన్ నివాసం ఓ సిటీ వరంగల్ నందు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అధ్యక్షతన ఎగ్ కార్ట్స్‌ను ఎన్ఈసిసి వరంగల్ జోన్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 50 మంది లబ్దిదారులకు ఎగ్ కార్ట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయి డ్రీమ్ ప్రాజెక్టు అయిన ఎగ్ కార్ట్స్ స్కీమ్ వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ అదేవిధంగా కోడిగుడ్ల వినియోగం పెంపొందించుటకు ఈ స్కీమ్ ప్రవేశపెట్టడం జరిగింది. కావున లబ్దిదారులందరూ ఈ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి సిఓఓ అన్నమలై, వరంగల్ ఫౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు, మాజీ ఎంఎల్‌ఏ ఆరూరి రమేష్, టిపిఎఫ్ వరంగల్ రీజియన్ ప్రెసిడెంట్ వి రామారావు, ఎన్ఈసిసి వరంగల్ జోనల్ కమిటీ మెంబర్ సుబ్రహ్మణ్యం, బి శ్రీనివాస్‌రెడ్డి,పాల్గొన్నారు.

## కన్న తల్లిదండ్రులను డబ్బుల కోసం కడ చేర్చిన కుమారుడు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం కన్న తల్లిదండ్రులను కడ తీర్చిన కసాయి కొడుకును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిని చూపుతు. విలేకరుల ముందు హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సాదుల్ నగర్ గ్రామానికి చెందిన మృతులు నర్సమ్మ కిష్టయ్య దంపతులకు ముగ్గురు కుమారులు ఉండగా ఓ కుమారుడు మరణించాడు. అయితే గత కొద్ది రోజుల కిందట సాదుల్ నగర్ గ్రామంలో వారి భూమి ని అమ్మగా వచ్చిన డబ్బులను ఇద్దరు కుమారులకు కోడలుకు డబ్బులు నాలుగు లక్షల చొప్పున పంచించ్చారు. అయితే చిన్న కుమారుడు లక్ష్మణ్ కువచ్చిన డబ్బులతో ఫైనాన్స్ కారు కొనుగోలు చేశాడు అదేవిధంగా జల్సాలకు అలవాటుపడ్డాడన్నారు. అయితే శనివారం సాదుల్ నగర్ గ్రామస్తుల సమాచారం మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడు లక్ష్మన్ విచారణ చేయగా తన తల్లిదండ్రులను డబ్బుల కోసమే హత్య చేసినట్లు తమ విచారణలో ఒప్పుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జాన్ రెడ్డి ఎస్సై పుష్పరాజ్ సిబ్బంది ఉపేందర్ శ్రీకాంత్ పోచయ్య అన్నారు..

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/దామెర:** మండలంలోని దుర్గంపేట గ్రామానికి చెందిన చిల్ల తిరుపతి ఇటీవల మృతిచెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో బీఆర్ఎస్ దుర్గంపేట కార్యకర్తలు బాధిత కుటుంబానికి శనివారం సుమారు రూ. 25 వేలతోపాటు వంట సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గంపేట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఆట, పాటలతో సంతోషంగా ఉండాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పిల్లలు ఆట, పాటలతో సంతోషంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కె సందీప అన్నారు. శనివారం అమె జనగామ పట్టణంలోని చిల్డ్రన్‌హోమ్(బాలసదనం)ను సందర్శించారు. అక్కడి మౌళిక వసతులు, ఆహారం అవుట్‌డోర్, ఇండోర్ గేమ్స్ వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఆట, పాటల ద్వారా పిల్లలు సంతోషంగా ఉండాలన్నారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, నిత్యం ఉల్లాసంగా ఉండాలని, పరిశుబ్రత పాటించాలని, వ్యాయామం చేయాలని సూచించారు. సరియైన బోజనం అందిస్తున్నారా..సబ్బులు, పేస్టులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీప్ ఎం రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జోష్నా, ఆర్ శ్రీహరి, బాలసదన్ చిల్డ్రన్‌హోం సూపరిండెంట్ వరునిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



**ప్రజాపక్షం/టేకుమట్ల :** విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,స్కూలు యూనిఫాంలు పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఆయాన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుంచే చదువుల్లో రాణించాలని,భవిష్యత్‌లో ప్రయోజకులు ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయులు, పాల్గోన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుట్ల చంద్రశేఖర్‌రావును ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా మాజీ ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుత, భవిష్యత్ రాజకీయాల గురించి కేసీఆర్ వీరితో చర్చించారు. అధైర్య పడకండి, ఖచ్చితంగా రాష్ట్రంలో రాబోయేది మన ప్రభుత్వమేనని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు.

## అంగన్‌వాడీలకు మేడారం డ్యూటీ చేసిన డబ్బులు చెల్లించాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** మేడారం మహాజాతరలో విధులు నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు డబ్బులు వెంటనే చెల్లించాలని సిఐటియూ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మహేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేడారం మహా జాతర ముగిసి ఇప్పటికి మూడు నెలలు దాటుతోంది. అయినా డ్యూటీ చేసిన అంగన్‌వాడీలకు డబ్బులు చెల్లించక పోవడం ప్రభుత్వం నిర్లక్ష్యంకు నిదర్శమన్నారు. జాతర విధి నిర్వహణలో కుటుంబాలను సైతం వదిలేసి రోజుల తరబడి రేయింబవళ్లు విధులు నిర్వహిస్తే ఇంత వరకు డబ్బులు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి డబ్బులు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె సమ్మక్క, జిల్లా కమిటీ సభ్యులు సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సాగు భూమికి హక్కు కల్పించాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు)ః** ఆదివాసీ సాగు భూమికి హక్కు కల్పించాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు చింత సోమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ఆయన గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిభిరానికి జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయికి దండ వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం రోడ్డుపై బైఠాయించి గిరినేతరులు చేసిన నినాదాలు గిరిజన సమాజాన్ని కించపరిచేలా రాస్తారోకో చేశారని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌శాఖ వారిని కోరారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్,మునేశ్వరరావు, మనోజ్, రాజేష్, సమ్మయ్య, తులసి, కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.

## చిల్డ్రన్‌హోమ్‌ను సందర్శించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప చిల్డ్రన్స్‌హోమ్ (బాలసదన్)ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లలు ఎలా చదువుకుంటున్నారు. సరైన వసతులు ఉన్నాయా లేదా సిబ్బంది బాగా చూసుకుంటున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది, టీచర్ల వల్ల ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్ ఎం రవీంద్ర న్యాయవాధి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జోష్న న్యాయవాధి, అసిస్లెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్ శ్రీహరి, చిల్డ్రన్ హోమ్ సూపరిండెంట్ వరుణిక, సిబ్బంది పాల్గొన్నారు.

# సాంబరాజు రవి కుటుంబానికి రూ.1.09లక్షల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి జాతీయ, రాష్ట్ర కమిటీలు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి కూతురు సాంబరాజు బావన పేరుపై రూ.1లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన చెక్కును అందజేయడం జరిగింది. అదేవిధంగా రవి భార్య దివ్యకు రూ.9,725 నగదును అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపిలు మాట్లాడుతూ సాంబరాజు రవి కుటుంబానికి ఎల్లవేలలా అండగా ఉంటామని తెలిపారు. ఏ సంఘం చేయని విధంగా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేసిన సంఘంగా తెలంగాణ రజక రిజర్వేషన్ చరిత్రలో నిలిచిపోతుందని సంఘానికి, నేషనల్ దోబి రిజర్వేషన్ సంఘ్‌లకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, సూరారం మాజీ సర్పంచ్ మేడిపల్లి శ్రీనివాస్, చాకలి ఐలమ్మ మనువడు చిట్యాల రామచంద్రం, సంపత్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమన్న, నేషనల్ దోబి సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరి, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మిన్నలాపురం జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన మౌలిక వసతులు



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన మౌళిక వసతులు ఉన్నాయని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్వినీ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆచార్య శ్రీ జయశంకర్ సర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిని చేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఎ యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో మొదటి సారిగా విద్యా సంవత్సరం మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణి చేసిన తొలి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మనమందరం కృషి చేయాలని, పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు జెడ్‌పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామ చంద్రయ్య, ఎంపిటిసీ వల్లపు గోపమ్మ, మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, ఎంఈఓ గుగులోతు రాము, ఎంపిడిఓ శీలార్ సాహెబ్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్,హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి : అంగన్వాడిల వినతి

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:** శనివారం రోజు మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత స్థలం భవనాలు నిర్మించాలని. అంగన్వాడి టీచర్లు ఆయాలకు వేతనాలు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని మహబూబాద్ పట్టణంలోని కంకర బోర్డ్ విక్రం నగర్ మిలిటరీ కాలనీ జగన్ కాలనీలలో ఖాళీగా ఉన్న ఆయాల పోస్టులను భర్తీ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి ఈ సమస్యలన్నీ ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి తీసుకొని వచ్చారు.
ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సమస్యలన్నీ త్వరలో పరిష్కారం చేయుటకు కృషి చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ అంగన్వాడి నేతలు మహముదా, వరలక్ష్మి పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

## ఈనెల 19న వాహన విడి పరికరాలకు వేలం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈ నెల 19 బుధవారం జిల్లా పోలీస్ శాఖకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి జిల్లా ఆర్మడ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ వేలంలో ప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చుని, ఈ వేలం ప్రక్రియ తేదీ 19న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. వేలం లో పాల్గొనేవారు తమ ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పాటు, రూ. 3000 రుసుము చెల్లించాలని, కొనుగోలు చేయని వారి రుసుము తిరిగి చెల్లించడం జరుగుతుందనిఅన్నారు.వేలం గురించి మరిన్ని వివరాలకు అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని ఎంటిఓ కిరణ్ ను 8712658170 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చుని, ఎస్పి తెలిపారు.

## లింగాలఘణపురం మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** లింగాలఘణపురం మండలంలోని ప్రతి గ్రామానికి ఆరు నెలల్లో సాగునీరు అందించే బాధ్యత నాదని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఘనపూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల నుండి వచ్చే యాసంగిలోపు అన్ని కాలువల మరమ్మత్తులు చేపట్టి ప్రతి గ్రామానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంత్రితో ప్రాజెక్టుపై సమీక్షసమావేశం నిర్వహిస్తానని తెలిపారు. మండలంలోని ముఖ్యమైన రోడ్లను జనగామ నుండి జీడికల్, జీడికల్ పల్లగూడ వయా గుమ్మడవల్లి, కోడూరు నుండి చీటూరు, సిరిపురం నుండి లింగాలఘణపురం, కిష్టపురం నుండి నేలపోగుల రోడ్లను పూర్తి చేసుకున్న తర్వాత మిగిలిన రోడ్లను పూర్తి చేసుకుందామన్నారు. మోడల్ స్కూల్ పనులను పూరి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరు శివకుమార్, వంశీధర్‌రెడ్డి, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, నాయకులు ఆంజనేయులు,బాలరాజు,మల్లయ్య, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో విధ్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మెరుగైన వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు వాటి సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకులు సాధించారని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, ఎంఈఓ బుచ్యానాయక్, కోఆప్షన్ సభ్యులు లాయక్, నాయకులు యాదాగౌడ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, మర్రి మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ కమలాపూర్ః** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ ని ఢిల్లీలోని వారి కేంద్ర హోంశాఖ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి బండి సంజయ్ సేవలు ఎంతో అవసరం ఉంటాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరగా కేంద్రమంత్రి బండి తాను ప్రజాసేవ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపినట్లు అశోక్ రెడ్డి తెలిపారు.

## నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్న తలారి దందాకోరులు




**ప్రజాపక్షం/ చిట్యాల:** చిట్యాల మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా మండలంలో వరి 7500 ఎకరాలు, ప్రత్తి 14,000 వేల ఎకరాలు మిర్చి 3500 ఎకరాలలో మండలంలోని రైతులు సాగు చేస్తున్నట్లు, మండలంలో 25 గ్రామపంచాయతీలలో ఫర్టి లైజర్, పెస్టిసైడ్ షాపులు 41 ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉంటే మండలంలోని గ్రామాలలో రైతుల అదును చూసుకొని కొంతమంది ఫర్టిలైజర్ పెస్టిసైడ్ షాప్ ల వాళ్లు పత్తి విత్తనాలకు ఒక్కో బస్తకు కు గవర్నమెంట్ రేటు 864 రూపాలు ఉండగా షాప్ ల వాళ్ళు ఒక్కోరకం బస్తాలకు 3 వేలు దొంగ సాటున బ్లాక్ రేట్లతో అమ్మతు కొన్ని బస్తాలకైతే 2 వేల చొప్పున మరికొన్ని బస్తాలకు 13 నుండి 15 వందల వరకు గుట్టు సప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసి నకిలీ సీడును రైతుల కంటగడుతూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని షాపు యజమానులు రైతులకు మాయ మాటలు చెబుతూ ఈ రకం బాగుంటుంది ఆ రకం బాగుంటుంది అంటూ వాళ్ళ మాయలో దింపుకొని రైతులను అమాయకులుగా చేసి అడ్డగోలుగా రూపాయలు దండుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.